

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





సోమవారం, జనవరి 19, 2026 పేజీలు: 4


## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి



3 లో




- -మేడారంలో సమావేశం.. కీలక నిర్ణయాలు
- -2027 గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు
- -మెట్రో రెండో దశ భూసేకరణకు పచ్చజెండా



## మునిసిపల్ ఎన్నికలకు
# గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్/వరంగల్, జనవరి 18 :
రాష్ట్రంలో మునిసిపల్? ఎన్నికల నిర్వహణకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఫిబ్రవరిలో ఈ ఎన్నికలు జరపాలని నిర్ణయించింది. ఆదివారం ములుగు జిల్లా మేడారంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ధనసరి సీతక్కతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 27వ మంత్రిమండలి సమావేశం సమ్మక్క సారలమ్మలు కొలువై ఉన్న మేడారంలో నిర్వహించామన్నారు. రాష్ట్రంలోని 116 మునిసిపాలిటీలు, ఏడు మునిసిపల్ కార్పొరేషన్లు, 2,996 వార్డు సభ్యుల పదవీకాలం పూర్తయినందున.. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు. డెడికేషన్ కమిషన్ ఇప్పటికే నివేదిక ఇచ్చిందని, దాని ఆధారంగా రెండు

-మిగతా 2లో..

## నేడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన

-ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తోరూ.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



2 లో

## కన్నుల పండుగగా
# సింగోటం జాతర



- -కిక్కిరిసిన భక్తజనం ఇసుకేస్తే రాలని ప్రజలు
- -భారీ పోలీస్ బందోబస్తు మధ్య రథోత్సవం తేరు
- -లక్ష్మీనరసింహస్వామి తేరు అంగరంగ వైభవంగా
- -లక్ష్మీదేవి దేవాలయం వరకు బయలుదేరుతుంది

కొల్లాపూర్ జనవరి 18 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ మండలనికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న సింగోటం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సింగోటం గ్రామంలో ఆదివారం రోజు లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహిస్తారు. లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవం తీరు రథోత్సవం తేరు

-మిగతా 2లో..

## మునిసిపల్ ఎన్నికలకు

# గ్రీన్ సిగ్నల్

రోజుల క్రితం రిజర్వేషన్లు ఖరారు చేశామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 15న శివరాత్రి, ఆ మరుసటి రోజు రంజాన్? పండుగ, తదనంతరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నందున.. వీలైనంత తొందరగా ఎన్నికలు జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2027 జూలై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో.. వాటి ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటినుంచే ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించామన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్? సర్క్యూట్?ను ఏర్పాటు చేసేందుకు కన్సల్టెన్సీని ఖరారు చేసినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 15లోగా ఆ కన్సల్టెన్సీ నుంచి నివేదిక వచ్చిన తర్వాత మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, టెంపుల్? సర్క్యూట్?ను అభివృద్ధి చేసేందుకు క్యాబినెట్? ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. దేవాదాయ, రెవెన్యూ, అటవీ పర్యాటక, పురాతత్వ శాఖలు సంయుక్తంగా సమగ్ర నివేదిక తయారు చేయాల్సిందిగా ఆదేశించినట్లు వెల్లడించారు. మొత్తంగా మార్చి 31 నాటికి సమగ్ర ప్రణాళికను రూపొందించాలని సీఎం ఆదేశించారన్నారు. హైదరాబాద్? మెట్రోకు సంబంధించి మొదటి దశ ప్రాజెక్టును ఎల్?అండ్?టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో ఇంతవరకు జరిగిన పురోగతిపై క్యాబినెట్? క్షుణ్ణంగా చర్చించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించిందన్నారు. అలాగే మెట్రో ఫేజ్?-2ఏ లోని నాలుగు కారిడార్లు, ఫేజ్?-2బీలోని మూడు కారిడార్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెండింగ్?లో ఉన్నాయన్నారు. ఈలోపు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రిమండలి నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకోసం రూ.2,787 కోట్ల అంచనా వ్యయమయ్యే భూసేకరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని చెప్పారు. దీంతోపాటు 14 ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు భూకేటాయింపులు చేశామని వెల్లడించారు. నల్లగొండలో స్టేట్? బ్యాంక్? ఆఫ్? ఇండియా నిర్మించే కార్పొరేట్? ఆఫీసుకు, పాలమూరులో కట్టే మరో కార్పొరేట్? ఆఫీసు నిర్మాణానికి సంబంధించి భూకేటాయింపులకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు ఒకచోట 20 కుంటలు, మరోచోట 17 కుంటలు ఇచ్చేందుకు గ్రీన్? సిగ్నల్? ఇచ్చామన్నారు. ఇక హైదరాబాద్? సమీపంలోని అబ్దుల్లాపూర్? మండలంలో ఎకో టౌన్? డెవలటచవతీతీచ?పమెంట్? కోసం టీజీఐఐసీకి 494 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఆమోదం తెలిపామన్నారు. హైదరాబాద్?లోని పోలీస్? కమాండ్? కంట్రోల్? సెంటర్? నుంచి శిల్పా లేఅవుట్? వరకు సుమారు 9 కిలోమీటర్ల రోడ్డు ప్రాంతంలో కొత్తగా హైలెవల్? బ్రిడ్జి ఏర్పాటుకు క్యాబినెట్? ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్? సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని అన్నారు.

కుంభమేళాను తలపించేలా మేడారం జాతర..
మేడారం దేవాలయ అభివృద్ధికి సుమారు 19 ఎకరాలు కేటాయించామని, మరో 21 ఎకరాలను సేకరించబోతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. భవిష్యత్తులో మేడారాన్ని తిరుపతి, కుంభమేళాను తలపించేలా చేస్తామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో లా కాలేజీలో 24 కొత్త పోస్టులు, ఫార్మసీ కాలేజీలో మరో 28 కొత్త పోస్టుల మంజూరుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో రిజిస్ట్రార్? పోస్టుకు కూడా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. అలాగే రాబోయే రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో మట్టిరోడ్లు కనిపించవన్నారు. హ్యామ్? రోడ్లకు సంబంధించి దాదాపు 6వేల కిలోమీటర్ల పనులను వేగవంతం చేయాలని, ఆర్?అండ్?బీ ద్వారా త్వరగా పనులు చేపట్టాలని నిర్ణయించామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో కొత్తగా పొట్లాపూర్? లిఫ్ట్ ఇరిగేషన్? ప్రాజెక్టుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. రామప్ప చెరువు నుంచి నీటిని లిఫ్ట్ చేసి, ములుగు జిల్లాలోని ఐదు గ్రామాలు, 30 చెరువులు, కుంటలను నింపడంతోపాటు 7500 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించనున్నట్లు పేర్కొన్నారు. రూ.143 కోట్ల అంచనా వ్యయంతో దీనిని నిర్మించ తలపెట్టినట్లు తెలిపారు. అలాగే జంపన్నవాగులో నిరంతరం నీరు ప్రవహించేలా రామప్ప చెరువు నుంచి పైప్?లైన్? వేస్తామని సీఎం ప్రకటించం సంతోషకరమన్నారు.

హైదరాబాద్? అవతల తొలిసారిగా క్యాబినెట్? భేటీ

నేడు ఉదయం గద్దెల ప్రాంగణం ప్రారంభం

కుటుంబ సమేతంగా వనదేవతలకు మొక్కులు చెల్లించుకోనున్న రేవంత్?

మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో నిర్వహించారు. ఈ భేటీ కోసం హరిత హోటల్?లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివ్షచవతీతీచ?సరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్?, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్?కుమార్?రెడ్డి, అజారుద్దీన్?, అడ్లూరి లక్ష్మణ్?కుమార్?, వాకిటి శ్రీహరి, వివేక్? ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్?బాబు విదేశీ పర్యటనలో ఉండటంతో, దామోదర రాజనర్సింహ ఇతర కారణాలతో హాజరుకాలేకపోయారు. సీఎం రేవంత్?, మంత్రులు ఆదివారం రాత్రి మేడారం హరిత హోటల్?లోనే బస చేశారు. సోమవారం ఉదయం సీఎం కుటుంబ సమేతంగా వన దేవతలను దర్శించుకుని, మొక్కులు చెల్లిస్తారు. పునర్నిర్మించిన గద్దెల ప్రాంగణాన్ని ప్రారంభిస్తారు. సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు మేడారం రావడం, భక్తుల రాక పెరిగిన నేపథ్యంలో 1,600 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కన్నుల పండుగగా

# సింగోటం జాతర



అంగరంగ వైభోగంగా లక్ష్మీదేవి దేవాలయం వరకు తేరు బయలుదేరినది. లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆలయ ట్రస్ట్ ధర్మకర్త కొల్లాపూర్ సహోస్తానా దిశలు ఆదిత్య లక్ష్మణరావు వచ్చి వారి కులదైవం దేవుడునిగా భావించి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి రథోత్సవ తీరులో పాల్గొంటారు వారితోపాటు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిజెపిపార్టీ జిల్లా మాజీ అధ్యక్షులుఏ లేని సుధాకర్ రావు. గ్రామ సర్పంచ్ ఆదిరాల యాదన్న గౌడ్. ఆధ్వర్యంలో రథోత్సవ తేరు కార్యక్రమం కొనసాగిస్తారు . ఇట్టి కార్యక్రమాన్ని తిలకించడానికి రెండు రాష్ట్రాల ప్రజలు తెలంగాణ ప్రాంత ప్రజలు రాయలసీమ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి రథోత్సవం బయలుదేరిన సమయంలో గొలుసులు పట్టుకొని వారి మొక్కుబడులను తీర్చమని స్వామివారిని వేడుకుంటున్న భక్తులు ఇలా ప్రతి సంవత్సరము సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సింగోటం లక్ష్మీనరసింహస్వామి జాతర రథోత్సవం జరుగుతుంది కాబట్టి దేవాలయము ముంగట ఉన్న మండపంలో ఉన్న రథోత్సవం 1000 మీటర్ల దూరంలో ఉన్న లక్ష్మీ దేవి దేవాలయం వరకు రథోత్సవం తీరును రెండో రాష్ట్రాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రథోత్సవం గొలుసులు పట్టుకొని లాగుతారు. మళ్లీ తిరిగి యథావిధి ఉన్న స్థానంలో మండపం దగ్గరికి వస్తుంది భక్తులు ఇక్కడి నుండి అక్కడి వరకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని రథం లాగి మొక్కుబడులు తీర్చుకుంటారు. స్వామివారి తేరును చూడడానికి రెండు కన్నులు సరిపోవు ఇసుక వేస్తే రాలని భక్త జనాలు సందడితో స్వామి వారి కీర్తనలు డబ్బు మేళాలతో ఊరేగింపు అలా స్వామివారి రథోత్సవశీ కార్యక్రమం జరుగును. నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ శాఖ యంత్రాంగం కొల్లాపూర్ నియోజక వర్గం పోలీస్ యంత్రాంగం ఇట్టి కార్యక్రమానికి బందోబస్తుగా పాల్గొన్నారు.



# నేడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన

నాగర్ కర్నూల్ జనవరి 18 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్
నియోజకవర్గంలోని మున్సిపాలిటీలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం పర్యటించనున్నరని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సోమవారం ఉదయం 9.00 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు నాగర్?కర్నూలు చేరుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా నాగర్?కర్నూలు పట్టణంలోని యెండబెట్ల వద్ద కేసరి సముద్రం హై లెవల్ బ్రిడ్జినిర్మాణానికి,ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, నాగర్?కర్నూలు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు (రూ.20 కోట్ల విలువైన)శంకుస్థాపనలు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపినారు. మధ్యాహ్నం 1.30 గంటలకు నాగర్?కర్నూలు నుండి రోడ్డు మార్గంలో హైదరాబాద్?కు తిరుగు ప్రయాణం చేసి సాయంత్రం 4.00 గంటలకు అక్కడికి చేరుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పర్యటన సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రోటోకాల్ అమలు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# లేబర్ కోడ్స్ రద్దుకై జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ,ప్రదర్శనను విజయవంతం చేయండి

## -సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 18 (ప్రజా జ్యోతి):**
బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక రైతు వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు జరగబోయే నారాయణపేట జిల్లా కేంద్రంలో ర్యాలీ,ప్రదర్శనలో ఔట్సోర్సింగ్ కార్మికులు, అంగన్వాడి,ఆశ,మిడ్ డే మీల్స్ వర్కర్స్, గ్రామపంచాయతీ వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్, వివో ఏలు, ఆర్పీలు, ఆటో కార్మికులు, అమాలీలు, భవననిర్మాణ కార్మికులు, ప్లంబర్స్, జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని రేపు జిల్లా కేంద్రంలో మోడీ ప్రభుత్వ విధాలను వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్ మాట్లాడుతూ
11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది ప్రజా సంక్షం ఇస్తూనే కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీ ని ఇచ్చింది. అంతేకాకుండా 29 కార్మిక చట్టాలు ఉంటే వాటిని నాలుగు లేబర్ కోడులుగా తీసుకురావడం జరిగింది. కనీస వేతనాలు అడగకుండా, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, పిఎఫ్, ఈఎస్ఐవతీతీచ ఉద్యోగ భద్రత చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా మోడీ ప్రభుత్వానికి నిదర్శనం ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను కాలరాస్తూ 8 గంటల నుండి 12 గంటల వరకు పని పెంచడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేగాకుండా 2025 లో వామపక్ష ల పోరాటాల ఫలితంగా జాతీయ ఉపాధి హామీ గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది కానీ ఇప్పుడు ఈ పనిలో దళితులు మైనార్టీలు బీసీలు , మధ్యతరగతి కుటుంబాలు పనిచేస్తున్నాయి పని లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే ఇవాళ కేంద్రం రాష్ట్రాల పైన రుద్దడం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తూ ఉంది ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం తక్షణమే దాని ఉపశమించుకోవాలని నూతన విద్యుత్ సవరణ చట్టం తీసుకురావడం జరిగింది. దాన్ని కూడా రద్దు చేసుకోవాలని ఈ నాలుగు చట్టాలను తక్షణమే రద్దు చేసుకోవాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగే 19 ర్యాలీలో ప్రదర్శనలో అధిక సంఖ్యలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవిందరాజ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అశోక్ రైతు సంఘం మండల నాయకులు ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ మండల కమిటీ 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**మహబూబ్‌నగర్, జనవరి 18 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మిడ్జిల్ మండలంలోని విశ్వకర్మ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్?ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ వ్యాపార సంఘం అధ్యక్షుడు గంజి కృష్ణ, రెడ్డి యువజన సంఘం సభ్యుడు దోమ కరుణాకర్ రెడ్డి హాజరై క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ సమాజం శిల్పకళ, వృత్తి నైపుణ్యాల్లో విశిష్టమైన సేవలు అందిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సంఘటితంగా ముందుకు సాగుతూ యువతకు వృత్తి పరమైన మార్గదర్శకత్వం అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మండల కమిటీ గౌరవాధ్యక్షులు వెంకటాచారి, ఆచారి, చంద్రమౌళి చారి, అధ్యక్షుడు కమ్మరి భాస్కరాచారి, ఉపాధ్యక్షుడు భాస్కరాచారి పాల్గొన్నారు. అలాగే కమిటీ సభ్యులు లక్ష్మీనాచారి, శేఖర్, అఖిల్, ఆదిత్య చారి, శ్రీనివాస్ చారి, శివచందర్, నరసింహ చారి, శ్రీధర్, విష్ణు చారి, రవిప్రకాశ్, రమేష్ చారి, అరుణ్ చారి, మల్లేష్, శివ, మహేష్, రమేష్, ఉదయ్ చారి, మల్లేష్ చారి, సతీష్ చారి, దోనూర్ భాస్కర్, మురళి, ఈశ్వర్ చారి, చంద్రశేఖర్ చారి, ఆచారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ నెట్‌బాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన కొండాపూర్ గిరిజన గురుకులం క్రీడాకారులు

**ధన్వాడ జనవరి -18(ప్రజా జ్యోతి)**
ఖమ్మం జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయ ప్రాంగణంలో ఈ నెల 16 నుంచి 18 వరకు నిర్వహించిన 69వ ఎస్?జి?ఎఫ్ రాష్ట్రస్థాయి 14 సంవత్సరాల లోపు బాలబాలికల నెట్?బాల్ పోటీల్లో నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కొండాపూర్ పీఎం శ్రీ గిరిజన గురుకులానికి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం (రన్నర్స్?అప్) సాధించారు
ఈ పోటీల్లో పాల్గొన్న గిరిజన గురుకులానికి చెందిన 8 మంది క్రీడాకారులు సెమీఫైనల్ మ్యాచ్?లో కరీంనగర్ జట్టును 22--05 స్కోరుతో ఘనంగా ఓడించి ఫైనల్?కు చేరుకున్నారు ఫైనల్ మ్యాచ్?లో స్థానిక ఖమ్మం జట్టుతో జరిగిన హోరాహోరీ పోటీలో చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్?లో 17--15 స్వల్ప తేడాతో ఓడిపోయి ద్వితీయ స్థానం సాధించారని శిక్షకులు డాక్టర్ రామ్మోహన్ గౌడ్ తెలిపారు
ఈ విజయంపై కొండాపూర్ గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ రాజారాం పీఈటీ ఆంజనేయులు నారాయణపేట జిల్లా ఎస్?జి?ఎఫ్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు క్రీడాకారుల క్రమశిక్షణ కఠిన సాధన అంకితభావమే ఈ విజయానికి కారణమని వారు అభినందించారు
భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లోనూ నారాయణపేట జిల్లా జట్టు మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు




# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయంలో పోటెత్తిన భక్తులు



**మల్దకల్ జనవరి 17(ప్రజా జ్యోతి డివిజన్):**
కోరిన కోరికలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం అమావాస్య రావడంతో వేలాది మంది భక్తులు క్యూలైన్ ద్వారా శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్నారు.దేవాలయంలో ఉదయం అభిషేకాలు అర్చనలు అనంతరం ఆలయ అర్చకులు వాల్మీకి పూజారులు భక్తులకు స్వామివారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేశారు.అమావాస్య సందర్భంగా దేవాలయ ఆవరణలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర హరికథను ప్రముఖ భాగవతార్ ఆంజనేయులు ఆలపించగా తబల బండలయ్య హార్మోని సుధాకర్ సహకారం అందించారు.దేవాలయానికి వచ్చిన భక్తులకు గద్వాల కాకతీయ టెక్నో స్కూల్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా,రాత్రి భక్తులకు శాంతినగర్ శివ శివాని స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,బాబురావు,సీతారాం రెడ్డి,రామచంద్రారెడ్డి,నరేందర్, చంద్రశేఖర్ రెడ్డి,రాముడు,పద్మా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బండయ్య గుట్ట దేవాలయ లో వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు ముగింపు



**కొల్లాపూర్ జనవరి 18 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణ పరిధిలో బండయ్య బుట్ట మీద ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల ముగింపుల సందర్భంగా వెంకటేశ్వర స్వామి పటాన్ని తీసుకొని భక్తులు ఆలయము నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీగా భక్తులు అఖండ భజనలతో స్వామివారి కీర్తనలతో ఆటపాటలతో స్వామివారి కళ్యాణ మహోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు.



# ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు

**ఎన్టీఆర్ పేరు వింటేనే ప్రతి తెలుగు హృదయానికి ఒక పరవశం**
**అన్న కథానాయకునిగా నిన్నటి తరానికి**
**ప్రజా నాయకుడిగా నేటి తరానికి**
**యుగపురుషుడిగా యువతరానికి ఆదర్శం**
**నందమూరి తారక రామారావు అనే మూడు అక్షరాలు**
**మూడు తరాలకు స్ఫూర్తినిచ్చిన మంత్రా అక్షరాలు**
**రాబోయే తరాలకు చరిత్రక అద్భుతాలు ఎన్టీఆర్**





**కొల్లాపూర్ జనవరి 18 ప్రజా జ్యోతి**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశ్వ విజ్ఞాపన సార్వభౌమ నందమూరి తారక రామారావు30వ వర్ధంతి వేడుకలను కొల్లాపూర్ పట్టణ లో ఎన్టీఆర్ చివరస్త దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఎన్టీఆర్ నినాదాలతో వర్ధంతి వేడుకలు ఘనంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నిర్వహించారు. ఎన్టీ రామారావు అంటేనే తెలుగోడి పౌరుషం తెలుగు జాతికి కీర్తి తెచ్చిన మహనీయుడు ఆయన రంగస్థలంలో మహా నాయకుడు ఎన్టీఆర్కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు ఆదివారము రోజు జిల్లాలో నియోజకవర్గాల్లో గ్రామాల వాడవాడలో ఉన్న విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు జరుపుకున్న తెలుగుదేశం పార్టీఅభిమానులు.తెలుగుదేశం పార్టీఅధికారం లోకి వచ్చిన ఎనిమిది నెలలు లోనే తిరుగుబాట బావుటా వెన్నుపోటా ఎన్టీఆర్ మరణానికి కారణాలు ఎన్నెన్నో వున్నాయి. మహాభారతం లో కర్ణుడు మరణానికి ఎన్ని కారణాలు వున్నాయో అంతకన్నా ఎక్కువ కారణాలు ఎన్టీఆర్ మరణానికి వున్నాయి, అప్పట్లో ఏమి జరిగిందో ఇప్పటి టీడీపీ నేతలలో కొందరికి తెలియక పోవచ్చు సీనియర్ టీడీపీ ఎమ్మెల్యే లు నాయుకులందరికీ తెలుసు,ఎన్టీఆర్కు భజన చేస్తున్న వారిలో చాలా మంది ఆయనకు వెన్నుపోటు పొడిచిన వారే బ్రతుకున్నప్పుడు వెన్నుపోటు పొడిచి ఆయన మరణానికి కారణం అయిన వారే ముసలి కన్నీరు కారుస్తున్నారు. అప్పటి లక్ష్మీపార్వతిని తిడుతున్న వారిలో అతి కొద్దిమంది మినహా మిగతా వారందరూ ఆమె కు వంగి వంగి దండాలు పెట్టారు కొందరయితే ఆమె కాళ్ళ పై కూడా పడ్డారు అలా రోజుల్లో సంఘటనలు జరిగాయి. కార్యకర్తలు కు చంద్రబాబు వెన్నుపోటు పొడుస్తున్నారని విమర్శలు ఆరోపణలు చేస్తున్న అప్పట్లో ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచామని మరిచిపోయా రేమోఇక అసలు విషయానికి వస్తే మద్రాసీలు లు గా ముద్ర వున్న తెలుగు వారికి అన్ని రంగస్థలంలో విధాలుగా గుర్తింపు తెచ్చారు కోటీశ్వరుల కే పరిమితమైన రాజకీయాన్ని మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కూడా రాజకీయాన్ని తెలియపరిచారు.మహానుభావుడు చనిపోయిన రోజు సామాన్యులు ఎమ్మెల్యే లు ఎంపీ లు అయ్యారు మంత్రులు కూడా అయ్యారు అలాంటి వారే తిరుగు బాటు చేశారు వెన్నుపోటు అదికూడా అధికారం లోకి వచ్చి ఎనిమిది నెలలు లోపే అంతా కూడబలుకున్నారా పథకం ప్రకారం నమ్మించి నమ్మకం తో కొట్టేచారా, మరొక ముఖ్య విషయం ఏమిటంటే జడ్పి చైర్మన్ లు డీసీసీబీ చైర్మన్ లు జడ్పీటీసీ లు ఎంపీపీ లు నామినేటెడ్ చైర్మన్ లు డైరెక్టర్ పదవులు ఎన్టీఆర్ అధికారం కోల్పోవటానికి మూడు నెలలు ముందే పొందిన వారు కూడ ఎన్టీఆర్ ని వదిలేయటం లో వారికి జరిగిన అన్యాయం ఏమిటి అయినా ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచారు అలాంటి వారి లో చాలా మంది రాజకీయంగా కనుమరుగు అయ్యారు. బీసీ ల అంబేత్కర్ మరణించిన రోజు అంబేత్కర్ ను దళితలు ఎలా కొలుస్తారో బీసీ వర్గాలు కూడ తమ అంబేత్కర్ గా ఎన్టీఆర్.ని కొలుస్తారు. పూజిస్తారు అప్పట్లో లక్ష్మీపార్వతి కి వంగి వంగి దండాలు పెట్టిన వారు ఆమె కు పాదాభివంధనం చేసిన వారు బహాటం గా పొగిడిన వారు కూడా అలాంటి వారితో పాటు కుటుంబం సభ్యులు ఎమ్మెల్యే లు మంత్రులు మెజారిటీ నామినేటెడ్ చైర్మన్ లు జిల్లా పరిషత్ చైర్మన్ లు డీసీసీబీ చైర్మన్ లు పార్టీ నాయుకులు కూడ తనను వెన్నుపోటు పొడవటం ఎన్టీఆర్ గారు భరించ లేకపోయారు. సహించలేకపోయారు.జిర్ణించుకోలేక పోయారు. నిత్యం ఆవేదనతో కన్నీరు మున్నీరుగా విలపిస్తూ కొన్ని నెలలు గడిపారు కానీ ఆయన గుండె ఆయన బాధను ఆవేదనను ఏడ్పునుచూడలేక పోయింది వెంటనే కొట్టుకోవటం ఆపేసింది వెంటనే గుండె ఆగింది ఆ మాహానుభావుడు ఈ లోకాన్ని వదిలి పోయారు, దీనిని ఒక రకంగా పరోక్షంగా ఆయనది ముమ్మాటికీ హత్య అని అప్పట్లో చాలా చాలా మంది మేధావులు ఆవేదనతో బాధతో కోపం తో ఆయన మరణం ను జిర్ణించుకొ లేక ఆలా కామెంట్ లు చేసారు. ఎన్టీఆర్ ఏయే కారణాలతో మరణించారోఅనే విషయం ప్రక్కనబెడితే ఆయన మరణించన విషయం వాస్తవం లక్ష్మి పార్వతి అత్యుస్తాహం తో ఎన్టీఆర్ అధికారం కోల్పోయారా లక్ష్మి పార్వతి ని అడ్డం పెట్టి ఎన్టీఆర్ని అధికారం నుండి దించేచారా అనే విషయం ఇప్పుడే చెప్పినా ఎన్టీఆర్ అభిమానులే నమ్మరు. ఎన్టీఆర్ అధికారం కోల్పోయింది వాస్తవం ఆయన ఎవరెవ్వరిని గుడ్డిగా నమ్మారో ఇష్టపడ్డారో వారే తనపై తిరుగుబాటా వెన్నుపోటు పొడిచారా అనే విషయం ప్రక్కన బెడితే ఎన్టీఆర్ గుండె పోటుతో మరణించింది నిజం ఆయన మరణానికి కారణం అయిన వారిలో కొందరు ఘోరాతి ఘోరంగా మరణించారు. కొందరు పిచ్చోళ్ళు కూడా అయ్యారు ఈ కథనంలో అన్నీ నిజాలే స్వీయ అనుభవం తో వ్రాసినవే అప్పట్లో లోకేష్ చిన్న పిల్లాడు అప్పట్లో జరిగింది,ఆయన కేమి తెలియదు టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి కి కూడా అన్నీ తెలుసు ఎన్టీఆర్ మరణించిన విషయం పై సోషల్ మీడియా లో కొందరు చెబుతున్నవన్నీ అబద్దాలే అప్పట్లో ఏమేమి జరిగిందో కొందరికి మాత్రమే తెలుసు ఆ కొందరిలో ఒకరిద్దరు.

## తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

చిన్నంబావి, జనవరి 18 (ప్రజాజ్యోతి): కలిసి మెలిసి చదువుకున్నా చిన్ననాటి మిత్రుని కుటుంబానికి తోటి స్నేహితులు ఆదివారం ' ఆర్థిక.చేయూతనశీదించారు ఆదర్శప్రాయంగా నిలిచారు. చెల్లెపాడు (వెంకటంపల్లి) గ్రామానికి చెందిన కోటకొండ పురేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న ఆయన పాఠశాల మిత్రులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. పురేందర్ అయ్యవారి పల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002--2003 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న తోటి విద్యార్థులంతా కలిసి పురేందర్. చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సేకరించిన నగదును గ్రామ సర్పంచ్ కోటకొండ పెద్ద నరసింహ చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్. లోకేష్, సురేష్, కురుమయ్య, స్వాములు, చక్రవర్తి, రాముడు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు. తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన వారి సేవను గ్రామస్తులు అభినందించారు.



## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**వెల్దండ( ప్రజా జ్యోతి )జనవరి 18:**

వెల్దండ మండలంపెద్దాపూర్ గ్రామ సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన పసుపుల వెంకటేష్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రిశీద మంజూరు అయినా 60 వేల రూపాయల చెక్కు ను ఆదివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలు అత్యవసర సమయంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి ఆర్థికంగా అండగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రసాద్ చారి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్
కేశమల్ల కృష్ణ, వార్డు మెంబర్ లు శ్రీధర్ ప్రసాద్ గౌడ్, తిరుపతి నాయక్, లలితమ్మ మల్లయ్య, మమత అనిల్ కుమార్, నాయకులు గుద్దటి లక్ష్మరెడ్డి, వరికుప్పల ఆంజనేయులు, నెంటా శ్రీను, హరిలాల్ నాయక్, పసుపుల రాఘవులు, సుధాకర్, వెంకటేష్, కొమ్మగోని రామచంద్రయ్య గౌడ్, శ్రీశైలం, వీణ అజార్, కాటిక రాములు, వెంకటయ్య, లింగయ్య, శ్రీను, భరత్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

**భారీ గజమాలతో స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**కల్వకుర్తి, జనవరి 18 ( ప్రజా జ్యోతి ) :**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, క్యాంపు కార్యాలయంలో హెల్త్,క్యాంపును ప్రారంభించి కేకు కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.తదుపరి కార్యకర్తలు శాలువాలతో ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన ఎజెండా అన్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు అందరికీ అండగా ఉంటానని భరోసానించారు. ఇంత పెద్ద ఎత్తున ఈ ప్రోగ్రాం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, శాన్వాజ్ ఖాన్, ఎజాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

